తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక


# తరంగాలు


Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
22 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 324
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# కమ్యూనిస్టులారా కలిసి పోరాడుదాం

- కేసీఆర్.. ప్రభుత్వాన్ని కూలగొడతావా? నీవల్ల కాదు
- ప్రగతి భవన్‌ను జ్యోతిరావుపూలే భవన్‌గా మార్చాం
- ఎందరో అమరవీరుల పోరాటాల గడ్డ భువనగిరి ఖిల్లా
- ఆగస్టు 15కు తప్పకుండా రూ.2లక్షల రుణమాఫీ
- రాష్ట్ర అవతరణను తప్పు పట్టిన మోడీకి బుద్ధి చెప్పాలి
- చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించండి : సీఎం

తరంగాలు-భువనగిరి

"ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో విద్యార్థుల బలిదానాన్ని చూసి సోనియాగాంధీ రాష్ట్ర అవతరణను చేస్తే మోడీ దాన్ని తప్పు పట్టారు. అలాంటి పార్టీకి, వ్యక్తికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. అలాగే, మేము చేసిన సేవలకు గుర్తింపుగా.. ప్రజలిచ్చిన తీర్పును కేసీఆర్ లెక్కచేయకుండా ప్రభుత్వాన్ని కూలగొడతానని మాట్లాడుతున్నారు. నల్లగొండ పోరాట వీరులైన.. కమ్యూనిస్టులారా కలిసి పోదాం.. మిమ్మల్ని అవమానించిన కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో మరోసారి బుద్ధి చెబుదాం." అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేసీఆర్, మోడీలపై తీవ్ర స్థాయిల

-మిగతా 2 లో



# 24 నుంచి కేసీఆర్ రోడ్ షోలు


- మిర్యాలగూడ నుంచి సిద్దిపేట దాకా
- మే 10న ముగింపు
- బస్సు యాత్రలో ఆ మూడు అంశాలే ప్రధానం..
- బీజేపీని ఎండగట్టటం..కాంగ్రెస్‌ను నిలేయటం..
- బీఆర్ఎస్సే రాష్ట్రానికి రక్ష అని చెప్పటం

తరంగాలు-హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల ప్రచార నిమిత్తం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించ తలపెట్టిన బస్సు యాత్ర షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. ముందుగా అనుకున్న దానికంటే రెండు రోజులు ఆలస్యంగా ఈనెల 24 నుంచి యాత్ర ప్రారంభం కానుంది. మే 10 వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో భాగంగా కేసీఆర్ పలు జిల్లాల్లో రోడ్ షోలు, కార్నర్ మీటింగులు కూడా నిర్వహించనున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో 24న సాయంత్రం 5.30 గంటలకు ఆరంభమయ్యే ఈ యాత్ర వచ్చేనెల 10న సాయంత్రం 6.30 గంటలకు సిద్దిపేటలో జరిగే బహిరంగ సభతో ముగియనుంది. ఈ సందర్భంగా ముఖ్యంగా మూడు అంశాలపై బీఆర్ఎస్ అధినేత ఫోకస్ చేయనున్నారు. కేంద్రంలోని బీజేపీ పదేండ్లలో తెలంగాణకు చేసిందేమిటి..? ఇచ్చిందేమిటి..? అని ఆ పార్టీని ఎండగట్టటం, అసెంబ్లీ ఎన్నికల్లో హామీనిచ్చిన ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్‌ను

-మిగతా 2 లో

# పెరుగుతున్న పార్టీల ఎన్నికల వ్యయం



- నిర్దేశిత ఖర్చుకు మించి నోట్లు కురిపిస్తున్న అభ్యర్థులు, పార్టీలు
- ప్రపంచంలో అత్యంత ఖరీదైనవిగా 2019 ఎన్నికలు
- ఆ సమయంలోనే తెగిన కట్టల విలువ దాదాపు రూ.60 వేల కోట్లు
- ఈ సారి అంతకు మించే ఉంటుంది
- రాజకీయ పరిశీలకులు, ఎన్నికల విశ్లేషకుల అంచనా
- ఈ విధానం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హెచ్చరిక

2 లో



# బీజేపీ తుడిచిపెట్టుకుపోవడం ఖాయం

- దేశాన్ని కాపాడుకుంటాం
- రాజ్యాంగాన్ని రక్షించడం ముఖ్యం
- మోడీ హామీ అవసరం లేదు.. రాజ్యాంగ హామీ కావాలి
- దేశంలో 90 శాతం నిరుద్యోగ యువత
- ఇండియాకు ఓటుతోనే దేశ రక్షణ
- ఆలోచించి ఓటు వేయండి : రాంచీలో ఇండియా ఫోరం నేతల పిలుపు
- సీపీఐ(ఎం) ప్రధాన కార్యాదర్శి సీతారాం ఏచూరి సంఘీభావం

తరంగాలు--న్యూఢిల్లీ

బీజేపీ ఓటమి ఖాయమైందని, ఆ పార్టీ తుడిచిపెట్టుకుపోతుందని ఇండియా బ్లాక్ నేతలు స్పష్టం చేశారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, జార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ అరెస్ట్‌కు నిరసనగా ఆదివారం జార?ండ్ రాజధాని రాంచీలో ప్రభాత్ తారా గ్రౌండ్ వేదికగా ఇండియా ఫోరం న్యాయ తిరుగుబాటు మెగా ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీకి జార?ండ్‌లోని అధికార జార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) నాయకత్వం వహించింది. వేదికపై అరవింద్ కేజ్రీవాల్, హేమంత్ సోరెన్‌లకు ప్రత్యేకంగా రెండు కుర్చీలను ఖాళీగా ఉంచారు. ఇందులో పాల్గొన్న జెఎంఎం కార్యకర్తలు సోరెన్ మాస్కులు ధరించి వచ్చారు

-మిగతా 2 లో

# మెదక్ లో కాంగ్రెస్‌దే హవా



- 25 ఏండ్లుగా కాంగ్రేసేతర పార్టీలదే హవా
- బోణీకొట్టేందుకు కాంగ్రెస్ వ్యూహ రచన
- 1980లో ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం 1999 నుంచి గెలవని కాంగ్రెస్
- బీజేపీ ఒక సారి, బీఆర్ఎస్ ఐదు సార్లు గెలుపు
- మెదక్‌లో సీఎం వర్సెస్ మాజీ సీఎం
- స్వయంగా ప్రచారంలో పాల్గొంటున్న ఇద్దరు నేతలు

తరంగాలు- ప్రాంతీయ ప్రతినిధి

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో పాతికేండ్లుగా కాంగ్రేసేతర పార్టీల హవానే నడుస్తోంది. ఒక సారి బీజేపీ, ఐదు సార్లు బీఆర్ఎస్ గెలిచాయి. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీనే అధిక సార్లు గెలిచింది. 1980లో ఇందిరాగాంధీ మెదక్ నుంచి ఎంపీగా గెలిచి దేశ ప్రధాని అయ్యారు. ఆ తర్వాత మాజీ సీఎం కేసీఆర్, ఆలె నరేందర్, విజయశాంతి లాంటి ఉద్దండులు మెదక్ ఎంపీగా గెలిచారు. ఈ పాతికేండ్ల అపజయాల నుంచి బయటపడి గెటలిచి తీరాలన్న కసితో ప్రస్తుతం కాంగ్రెస్ ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక వ్యూహ రచన చేస్తూ ప్రజాదరణ ఉన్న బీసీ అభ్యర్థిని పోటీకి దించారు. తానే ఎన్నికల ప్లాన్ రచిస్తూ నేరుగా ప్రచార రంగంలోకి దిగారు. బీఆర్ఎస్ సైతం డబుల్ హ్యాట్రిక్ కోసం కేసీఆర్, హరీశ్‌రావు స్వయంగా రంగంలోకి దిగారు. మెతుకు సీమ ఓటర్ల తీర్పు ఎటువైపో వేచి చూడాలి. మెదక్ లోక్‌సభకు జరిగిన ఎన్నికల చరిత్రను పరిశీలిస్తే..

-మిగతా 2 లో



# మాల్దీవ్‌లో కౌన్ బనేగా ప్రెసిడెంట్

- కొనసాగుతున్న పార్లమెంటు ఎన్నికలు
- మొయిజ్జుకు మద్దతు లభిస్తుందా.. లేదా.. హాట్ టాపిక్

మాలె : మాల్దీవుల్లో పార్లమెంటు ఎన్నికలు కొనసాగుతున్నాయి. మాల్దీవుల పార్లమెంట్ (మజ్లీస్)లో ఐదేండ్ల కాలానికి 93 మంది సభ్యులను ఎన్నుకునేందుకు సుమారు 2.8 లక్షల మంది ప్రజలు తమ ఓటు హక్కుని వినియోగించుకోనున్నారు. అయితే ఈ ఎన్నికలు అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు కాదు.. గతేడాది అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన మొయిజ్జు.. తన విధానాలను ముందుకు తీసుకువెళ్లేందుకు పార్లమెంట్ మద్దతు లభిస్తుందా లేదా అనేది తేలనుంది.

-మిగతా 2 లో



# ధాన్యానికి మద్దతు ధర ఇప్పిస్తా

రైతులు తొందరపడి తక్కువ ధరకు విక్రయించొద్దు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

తరంగాలు--సిద్దిపేట

ధాన్యానికి రూ.2203 మద్దతు ధర ఇప్పిస్తానని.. రైతులెవరూ అధైర్యపడొద్దని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం పెద్దకోడూర్ గ్రామ పరిధిలోని మెట్టు బండల

-మిగతా 2 లో

# కమ్యూనిస్టులారా కలిసి పోరాడుదాం..

(మొదటి తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం యాదాద్రి భువనగిరి పట్టణంలో కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలిపించాలని నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ సభలో సీఎం ప్రసంగించారు. భువనగిరి, నల్లగొండ అంటేనే పౌరుషం.. విప్లవ చైతన్యవంతులైన ప్రజల అడ్డా అని తెలిపారు. ప్రజలు పడుతున్న బాధలను చూసి చెలించి కొమరం భీమ్ ప్రారంభించిన జల్–జంగల్–జమీన్ ఆసరాగా భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ విప్లవ పోరాటానికి కమ్యునిస్టులు నాంది పలికారని గుర్తుచేశారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి, కొండా లక్ష్మణ్‌బాపూజీ లాంటివారు బానిసత్వానికి అడ్డంగా నిలబడి బాంచన్ దొర అనే నినాదానికి చరమగీతం పలికి, ఈ ప్రాంత ప్రజల విముక్తి కోసం పోరాటాలు నిర్వహించిన త్యాగమూర్తుల గడ్డ అని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలను బంధ విముక్తి చేసిన యోధులను స్మరించకుండా ఉండలేమన్నారు. కష్టాలు వచ్చినా నష్టాలు వచ్చినా పేదలకు అండగా ఉండి సొంత నిధులను ఖర్చు చేసిన కోమటిరెడ్డి బ్రదర్స్ మీకు అండగా ఉన్నారని తెలిపారు. ఒకవైపు నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో గుత్తా సుఖేందర్‌రెడ్డి, జానారెడ్డి ఉన్నారని, మరో వైపు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాజగోపాల్ రెడ్డి ఉన్నారని, వారి మధ్య మెజార్టీ కోసం పోటీ ఉందన్నారు.

**ఆగస్టు 15కి తప్పకుండా రుణమాఫీ**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సాక్షిగా చెబుతున్నా.. ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని సీఎం రేవంత్ భరోసా ఇచ్చారు. రైతులకు వచ్చే సీజన్‌లో ధాన్యానికి రూ.500ల బోనస్ ఇస్తానని హామీ ఇచ్చారు. యాదాద్రిని యాదగిరి గుట్టగా మారుస్తామని తెలిపారు. బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వలు పూర్తి చేస్తామన్నారు. ఎస్ఎల్బీసీ, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తామని తెలిపారు.

**కమ్యూనిస్టులారా.. కలిసి మోడీని ఓడిద్దాం**

ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం), సీపీఐతో కలిసి పోదామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెళ్లి కలిశారని, తమ మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ మోడీని గద్దె దించడానికి కలిసి కృషి చేయాలని కోరారు. తాను కమ్యూనిస్టులను ఏనాడూ అవమానించలేదని, అలాంటి సంఘటనలు లేవన్నారు. కమ్యూనిస్టులను తన అవసరాల మేరకు కడుపులో తలకాయ పెట్టి, వారి సహాయం తీసుకొని కరివేపాకు లాగా తీసిపారేసిన కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. తనతోపాటు ముఖ్యమంత్రి పదవికి అన్ని అర్హతలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఉన్నాయన్నారు. కేంద్ర కమిటీ తనకు ముఖ్యమంత్రి పదవి ప్రత్యేక పరిస్థితుల్లో కేటాయించిందన్నారు.

# మెదక్ లో కాంగ్రెస్‌దే హవా

(మొదటి తరువాయి)

పాతికేండ్లుగా ఇక్కడ కాంగ్రెస్ బోని కొట్టలేక పోయింది. అంతకు ముందు కాంగ్రెస్ గాలే వీచింది. గత నాలుగు సాధారణ ఎన్నికలతో పాటు ఒక ఉప ఎన్నిక జరుగగా వరుసగా బీఆర్ఎస్ గెలుస్తూ వచ్చింది. 2004లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి ఆలె నరేంద్ర, 2009లో విజయశాంతి గెలిచారు. 2014లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కేసీఆర్ మెదక్ పార్లమెంట్‌కు పోటీ చేసి గెలిచారు. కేసీఆర్ ఎంపీ పదవికి రాజీనామా చేయడంతో జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ ఎంపీగా కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలిచారు. 2019 ఎన్నికల్లోనూ కొత్త ప్రభాకర్‌రెడ్డి రెండో సారి ఎంపీ అయ్యారు. బీఆర్ఎస్ డబుల్ హ్యాట్రిక్ కోసం మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని పోటీకి దించింది. ఆయన మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో బాగా పరిచయాలున్న వ్యక్తి కావడం, ఆర్థిక వనరులు పుష్కలంగా ఉండటంతో ప్రచారంలో ముందున్నారు. కేసీఆర్, హరీశ్‌రావు స్వయంగా రంగంలోకి దిగి ప్రచారం చేస్తున్నారు. కానీ ఈ సారి కాంగ్రెస్ మెదక్‌లో ఖాతా తెరవాలని చూస్తోంది. మెదక్ పరిధిలో ఉన్న సంగారెడ్డి, పటాన్‌చెరు, మెదక్, నర్సాపూర్, సిద్ధిపేట, దుబ్బాక, గజ్వేల్ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కరే ఎమ్మెల్యే ఉన్నప్పటికీ అమలు చేసిన పథకాలపై కాంగ్రెస్ ఆశలు పెట్టుకుంది. అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ సామాజికత కూడా కలిసొస్తుందని భావిస్తోంది. రెండున్నర దశాబ్దాల నుంచి గెలవలేకపోయిన కాంగ్రెస్ ఈ సారి సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కచ్చితంగా గెలిచి తీరాలన్నట్టు పనిచేస్తోంది. రేవంత్‌రెడ్డి తనదైన వ్యూహాలతో బీఆర్ఎస్, బీజేపీలను పక్కకు నెట్టి గెల్చుకుంటామని ధీమాలో ఉన్నారు. బీజేపీ కూడా పోటీ చేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ మధ్యే పోటీ జరగనుంది.

**సీఎం వర్సెస్ మాజీ సీఎం**

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో అభ్యర్థుల మధ్య పోటీ కంటే సీఎం రేవంత్‌రెడ్డి వర్సెస్ మాజీ సీఎం కేసీఆర్ అన్నట్లుగా కనిపిస్తోంది. వ్యూహ ప్రతివ్యూహాలతో రాటుదేలిన ఆ ఇద్దరూ మెదక్ సీటును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కేసీఆర్ సొంత ఇలాకైన మెదక్ పార్లమెంట్ స్థానాన్ని గెల్చుకునేందుకు గులాబీ దళపతి రంగంలోకి దిగారు. మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఎన్నికల బాధ్యతలు అప్పజెప్పడమే కాకుండా తాను సైతం ఎన్నికల ప్రచారంలోకి వస్తున్నారు. ఈ నెల 16న అందరి కంటే ముందే మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. అంచనాలకు మించి జనాలు సభకు హాజరుకావడంతో క్యాడర్‌లో జోష్‌ను పెంచేలా కేసీఆర్ ప్రసంగించారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శనాస్త్రాలు సంధించారు. లిల్లీపుట్‌గాళ్లంటూ హేళన చేశారు. కరెంట్ కోతలు, ఎండిన పంటలు, వడ్ల కొనుగోలు వంటి అంశాలను ఎన్నికల ఎజెండా చేయగలి గారు. మరో పక్క కేసీఆర్‌ను ధ కొనేలా సీఎం రేవంత్‌రెడ్డి సైతం మెదక్‌లో దూకుడు పెంచారు. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి ఈ నెల 20న రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ర్యాలీ, సభలో పాల్గొని కేసీఆర్, హరీశ్‌రావు వైఫల్యాన్ని ఎండగట్టారు. మంత్రి కొండా సురేఖను నియోజకవర్గ ఇన్‌చార్జిగా పెట్టి మైనంపల్లి హనుమంతరావుకు సిద్ధిపేట బాధ్యతలు అప్పజెప్పారు. కేసీఆర్, హరీశ్‌రావు ఎత్తులను చిత్తు చేసేలా పావులు కదుపుతున్నారు. మెదక్‌లో రేవంత్‌రెడ్డి కేసీఆర్ ఇద్దరూ అభ్యర్థుల కంటే ఎక్కువగా పట్టించుకోవడం విశేషం.

# బీజేపీ తుడిచిపెట్టుకుపోవడం ఖాయం

(మొదటి తరువాయి)

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ''జైలు కా తాలా తూటేగా, హేమంత్ సోరెన్ చుటేగా'' (జైలు తాళం పగలగొడతాం. హేమంత్ సోరెన్‌ను విడుదల అవుతారు), ''జార?ండ్ ఝుకేగా నహీ'' (జార?ండ్ తలవంచదు)'' వంటి నినాదాలు చేశారు.

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, జెఎంఎం అధినేత శిబు సోరెన్, కేజ్రీవాల్ భార్య సునీతతో పాటు హేమంత్ సోరెన్ భార్య కల్పన సోరెన్, పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్, ఆర్‌జేడీ నేత, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు. అనారోగ్యం కారణంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గైర్హాజరయ్యారు. సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం కేరళలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సి ఉందని, అందుకే ఈ ర్యాలీకి హాజరుకాలేకపోతున్నానని, తమ పార్టీ సంఘీభావం, పూర్తి మద్దతు ఉంటుందని హేమంత్ సోరెన్ భార్య కల్పన సోరెన్‌కు లేఖ రాశారు. దాన్ని ఆమె సభలో చదివి వినిపించారు.

**బీజేపీ తుడిచిపెట్టుకుపోతుంది : ఖర్గే**

వచ్చే ఎన్నికల్లో బీజేపీ తుడిచిపెట్టుకుపోతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ''మేము ప్రజలకు భయపడుతాము. ప్రధాని మోడీ లాంటి నాయకులకు కాదు. ఇద్దరు ముఖ్యమంత్రులను జైలులో పెట్టడం వల్ల మేం భయపడం. ఇండియా బ్లాక్‌తో విడిపోవడానికి నిరాకరించనందుకు హేమంత్ సోరెన్‌ను జైలుకు పంపించారు. వారు మమ్మల్ని ఇసుక కింద పాతిపెట్టినా, మేము పైకి వస్తూనే ఉంటాం. రామ మందిర శంకుస్థాపన, పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ముర్ముని ఆహ్వానించకుండా ప్రధాని అవమానించారు. గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తే బీజేపీ తుడిచిపెట్టుకుపోతుంది. ఉపాధి, రైతుల ఆదాయంపై ప్రధాని మోడీ అబద్ధాలు చెబుతున్నారు. ఎన్నికల సమయంలో మహాఘట్‌బంధన్‌కు ఓటు వేయండి. ఎవరికీ భయపడవద్దు. మోడీని ఎన్నికల్లో ఓడిపోనివ్వండి'' అని అన్నారు.

**నియంత పాలనకు చరమగీతం: జార?ండ్ సీఎం చంపై సోరెన్**

నియంత పాలనకు చరమగీతం పాడాలని జార?ండ్ సీఎం చంపై సోరెన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఢిల్లీ, జార?ండ్‌లో ఏం జరిగిందో ప్రతి ఒక్కరికీ తెలిసిందేనన్నారు. ఈ ర్యాలీ ద్వారా కేంద్రంలోని నియంత వైఖరిని బహిర్గతం చేస్తామని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని తొలి నుంచి అస్థిర పరిచేందుకు కేంద్రం ప్రయత్నించిందని ఆరోపించారు. ఆ క్రమంలో తుదకు హేమంత్‌ను జైలుకు పంపారన్నారు.

# పెరుగుతున్న పార్టీల ఎన్నికల వ్యయం

- నిర్దేశిత ఖర్చుకు మించి నోట్లు కురిపిస్తున్న అభ్యర్థులు, పార్టీలు
- ప్రపంచంలో అత్యంత ఖరీదైనవిగా 2019 ఎన్నికలు
- ఆ సమయంలోనే తెగిన కట్టల విలువ దాదాపు రూ.60 వేల కోట్లు
- ఈ సారి అంతకు మించే ఉంటుంది
- రాజకీయ పరిశీలకులు, ఎన్నికల విశ్లేషకుల అంచనా
- ఈ విధానం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హెచ్చరిక

తరంగాలు–న్యూఢిల్లీ : భారత్‌లో ఎన్నికల పండుగ మొదలైంది. లోక్‌సభ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ జరిగింది. అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. ఇక మిగతా దశల్లో జరగబోయే ఎన్నికలకూ ప్రచారాలు, సభలు హోరాహోరీగానే జరుగుతున్నాయి. పార్టీలు, అభ్యర్థుల పోస్టర్‌లు, హోర్డింగ్‌లు, బ్యానర్‌లు, కరపత్రాలు, ఊరేగింపులు, వీధి నాటకాలు, కుటుంబ సమావేశాలు, నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఓపెన్ జీప్ టూర్‌లు, ఇంటింటి ప్రచారాలు.. ఇలా ఒక పార్టీ ప్రచారంలో అనేకం ఉంటాయి. దీంతో అభ్యర్థులు చేసే ఖర్చు తీవ్రంగా పెరిగిపోతున్నది. అభ్యర్థులతో పాటు రాజకీయ పార్టీలు కూడా విపరీతమైన డబ్బులను ఖర్చు చేస్తూ ఎన్నికల్లో తమ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నాయి. ప్రచార ఖర్చులు, అలాగే ఓటర్లకు నగదు, వస్తువుల రూపంలో అక్రమ ప్రోత్సాహకాలు విపరీతంగా పెరుగుతున్నాయని రాజకీయ పరిశీలకులు, ఎన్నికల విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీకి చెందిన థింక్ ట్యాంక్ సీఎంఎస్ ప్రకారం.. భారత్‌లో 2019 సార్వత్రిక ఎన్నికలు ప్రపంచవ్యాప్తంగా నమోదైన అత్యంత ఖరీదైనవి. మొత్తం ఖర్చు దాదాపు రూ. 55,000–60,000 కోట్లు అని అంచనా. ఆ ఎన్నికల ప్రక్రియ దాదాపు 75 రోజులు కొనసాగింది. ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. అయితే, ఆ రికార్డును ప్రస్తుత ఎన్నికలు అధిగమిస్తుందనటంలో సందేహం లేదని విశ్లేషకులు అంటున్నారు. పోటీ తీవ్రత ఆధారంగా ఎన్నికల చివరి రోజుల్లో ఖర్చులు పెరుగుతాయని కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు అన్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గంలో 1,200 నుంచి 1,300 బూత్‌లు ఉన్నాయని ఆయన చెప్పారు. పార్టీల జిల్లా యూనిట్లు ప్రచార సామగ్రిని అందజేస్తాయి. లాజిస్టిక్స్, మానవశక్తి, రిఫ్రెష్‌మెంట్లు మొదలైన వాటిపై ఖర్చులను భరిస్తాయి. ''మేము ప్రతి అభ్యర్థికి ఒక లోక్‌సభ స్థానంలో ఒకే రౌండ్ కోసం 70,000 నుంచి 1,35,000 పోస్టర్‌లను అందించాలి. అది ఆరు లేదా ఏడు రౌండ్‌ల వరకు ఉండవచ్చు'' అని ఆయన చెప్పారు. ''అదనంగా కుటుంబ సమావేశాలు ఉన్నాయి. మూడు, నాలుగు పార్టీ సభ్యుల బృందాలు ఓటర్ల ఇండ్లను సందర్శిస్తాయి.

# ధాన్యానికి మద్దతు ధర ఇప్పిస్తా

(మొదటి తరువాయి)



వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు అధైర్య పడొద్దని.. తొందర పడి తక్కువ ధరకు విక్రయించొద్దని తెలిపారు. అధికారులతో మాట్లాడి.. రైతులకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. వెంటనే అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో, డీఎం సివిల్ సప్లై ఐకేపీ అధికారులతో మాట్లాడి.. వెంటనే వడ్ల కొనుగోలు ప్రారంభించాలని కోరారు. కాగా గత 15 రోజుల నుంచి వడ్లు కొనుగోలు కేంద్రాల్లోనే ఉన్నాయంటూ రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చి వాపోయారు. పనులన్నీ విడిచిపెట్టుకుని ఈ వడ్ల దగ్గరే ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని నష్టాలకు తట్టుకున్నా.. ఇటీవలే కురిసిన వర్షానికి ధాన్యం తడిసిపోయిందని వాపోయారు. కాగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి ఇన్ని రోజులవుతున్నా.. ఎందుకు కొనడం లేదంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరెంటు లేక పంటలు ఓ పక్క ఎండిపోతున్నాయని.. మరోపక్క చేతికందిన పంటలు నీటి పాలవుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఇలాంటి కష్టాలు లేవన్నారు. అనంతరం పలువురు రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా రగునవ్వ అనే రైతు మాట్లాడుతూ.. 15 రోజుల నుండి ఇక్కన్నే ఉంటున్నాం. కొనే నాథుడే లేడు.. కేసీఆర్ ఉన్నప్పుడు అన్ని ఇచ్చిండు.. ఇప్పుడు ఏం లేవు అంటూ వాపోయారు.

# మాల్దీవ్‌లో కౌన్ బనేగా ప్రెసిడెంట

(మొదటి తరువాయి)

మొయిజ్జు భారత వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారంటూ ప్రతిపక్షం ఆయనపై విరుచుకుపడుతోన్న సంగతి తెలిసిందే. గతేడాది అత్యున్నత పదవికి జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడు మొయిజ్జు అధికారంలోకి వచ్చారు. అయితే కూటమిలో భాగమైన ఆయన పార్టీ పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ 93 మందిసభ్యులు కలిగిన పార్లమెంటులో మైనారిటీగా ఉంది. అధ్యక్షుడు ఇబ్రహీం మొహమ్మద్ సోలీ నేతృత్వంలోని మాల్దీవియన్ డెమోక్రటిక్ పార్టీ పార్లమెంటులో 41 మంది సభ్యులతో మెజారిటీలో కొనసాగుతోంది. ఈ ఎన్నికల్లో భౌగోళిక రాజకీయాలు చాలా కీలక పాత్ర పోషిస్తున్నాయని మొయిజ్జు సీనియర్ సహాయకులు ఒకరు మీడియాతో పేర్కొన్నారు. భారత సైన్యాన్ని వెనక్కి పంపుతానని హామీ ఇచ్చి మొయిజ్జు అధికారంలోకి వచ్చారని, ఆయన ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అయితే పార్లమెంట్ సభ్యులు ఆయనకు సహకరించడం లేదని అన్నారు. మాల్దీవుల ప్రజల తీర్పు మిశ్రమంగా ఉండవచ్చని జర్నలిస్ట్ అహ్మద్ ఐద్ పేర్కొన్నారు. ఏ పార్టీకి మెజారిటీ వచ్చే అవకాశం లేదని, గట్టి పోటీ ఉందని అన్నారు. బహుశా 50–50 ఉండే అవకాశం ఉందని అన్నారు. మొయిజ్జు పార్టీ పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ సహా అన్ని ప్రధాన రాజకీయ పార్టీల్లోనూ చీలికలు ఉండటంతో స్పష్టమైన మెజారిటీ పొందే అవకాశం లేదని అంచనావేశారు.

# 24 నుంచి కేసీఆర్ రోడ్ షోలు

(మొదటి తరువాయి)

నిలేయటం, తెలంగాణకు బీఆర్ఎస్సే శ్రీరామరక్ష అనే విషయాలను ఆయన విడమరిచి చెప్పనున్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఢిల్లీ నేతలు బాస్‌లు, కానీ బీఆర్ఎస్‌కు మాత్రం తెలంగాణ ప్రజలే నిజమైన బాస్‌లనే నినాదాన్ని ఆయన ఎత్తుకోనున్నారు. వీటితోపాటు రైతు బంధు, రైతు రుణమాఫీ, ఇటీవల కురిసిన అకాల వర్షాలు, పంట నష్టం, ప్రభుత్వం పరిహారం ఇవ్వకపోవటం, ప్రాజెక్టుల్లో నీళ్లున్నా వదలకపోవటం, కరువు పరిస్థితుల్లో ప్రభుత్వ ఉదాశీనత తదితర సమస్యలను ఆయన రోడ్ షోల ద్వారా ప్రజలకు ఏకరువు పెట్టనున్నారు. లోక్‌సభలో తెలంగాణ వాణి వినిపించాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలంటూ కేసీఆర్ పిలుపునివ్వనున్నారు.

కేసీఆర్ రోడ్‌షోల వివరాలు (24.04.24 నుంచి)

ఈనెల 24– సాయంత్రం 5.30 గంటలకు మిర్యాలగూడ

రాత్రి 7 గంటలకు సూర్యాపేటలో రోడ్ షో (రాత్రి బస)

25 –సాయంత్రం 6 గంటలకు భువనగిరి (రాత్రి బస ఎర్రవల్లిలో)

26–సాయంత్రం 6 గంటలకు మహబూబ్ నగర్ (రాత్రి బస)

27–సాయంత్రం 6 గంటలకు నాగర్ కర్నూల్ (హైదరాబాద్‌లో రాత్రి బస)

28–సాయంత్రం 6 గంటలకు వరంగల్ (రాత్రి బస)

29–సాయంత్రం 6 గంటలకు ఖమ్మం (రాత్రి బస)

30–సాయంత్రం 5.30 గంటలకు తల్లాడ

30–సాయంత్రం 6.30 గంటలకు కొత్తగూడెంలో రోడ్ షో (రాత్రి బస కొత్తగూడెంలో)

మే నెలలో


01.05.24–సాయంత్రం6 గంటలకు మహబూబాబాద్‌లో రోడ్ షో (వరంగల్‌లో రాత్రి బస)

02.05.24–సాయంత్రం 6 గంటలకు జమ్మికుంట (వీణవంకలో రాత్రి బస)03.05.24–సాయంత్రం 6 గంటలకు రామగుండం (రామగుండంలో రాత్రి బస)04.05.24–సాయంత్రం 6 గంటలకు మంచిర్యాల (కరీంనగర్‌లో రాత్రి బస)05.05.24–సాయంత్రం 6 గంటలకు జగిత్యాల ( జగిత్యాలలో రాత్రి బస)06.05.24–సాయంత్రం 6 గంటలకు నిజామాబాద్ ( నిజామాబాద్‌లో రాత్రి బస)07.05.24–సాయంత్రం 5.30 గంటలకు కామారెడ్డి07.05.24–రాత్రి 7 గంటలకు మెదక్ (మెదక్‌లో రాత్రి బస)08.05.24–సాయంత్రం 5.30 గంటలకు నర్సాపూర్08.05.24–రాత్రి 7 గంటలకు పటాన్ చెరువు (ఎర్రవెల్లిలో రాత్రి బస)09.05.24–సాయంత్రం 6 గంటలకు కరీంనగర్ (కరీంనగర్‌లో రాత్రి బస)10.05.24–సాయంత్రం 5 గంటలకు సిరిసిల్లలో రోడ్ షో

10.05.24–సాయంత్రం 6.30 గంటలకు సిద్దిపేటలో బహిరంగ సభ (హైదరాబాద్‌లో రాత్రి బస)

# పార్లమెంట్ ఎన్నికల్లో కారు జోరు పెంచాలి

తరంగాలు– రాయపర్తి



పార్లమెంట్ ఎన్నికల్లో కారు జోరు పెంచేలా కార్యకర్తలు పాటుపడాలని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కారు జోరు కొనసాగేలా పని చేయాలని కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు. అసెంబ్లీ ఫలితాలు నిరాశకు గురిచేశాయని భావించకుండా రానున్న ఎన్నికల్లో తమ సత్తా చూపించాలన్నారు. తాము ప్రజల్లో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకు మేలు జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. తాము అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఎక్కడా రాజీ పడలేదు అన్నారు. ప్రజల శ్రేయస్సునే బీఆర్ఎస్ కోరుకుంటుందని చెప్పారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## -అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దమళ్ళ సత్యం...



**తరంగాలు/ఖమ్మం టౌన్**

మాలమహానాడు అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారుడు గుంతేటి వీరభద్రం కుమారుడి వివాహ వేడుకకు అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దమళ్ళ సత్యం హాజరై నూతన వధూవరుల ఆశీర్వదించారు. అనంతరం వధూవరుల కు గౌతమ్ బుద్ధ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు, జర్నలిస్ట్ బండి కుమార్, వేణు, యోనా రత్నం తదితరులు పాల్గొన్నరు.

# రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

## -వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్...

**తరంగాలు ప్రతినిధి/జనగామ**

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. ఆదివారం జనగామ జిల్లా, దేవరుప్పుల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ హాజరై మాట్లాడుతూ మోడీ మరోసారి అధికారంలోకి వస్తే దేశ భద్రత తో పాటు పేదల సామాజిక భద్రత ఆర్థిక భద్రతే లక్ష్యంగా పనిచేస్తాడని తెలిపారు. కడియం శ్రీహరి మాటల్లోనే నీతీ ఉంటది.. చేతల్లో అంత అవినీతినే అని, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ టిక్కెట్ ఇస్తే ఆయనకు వెన్నుపోటు పొడిచాడని తెలిపారు. మాదిగ నేతలను రాజకీయంగా ఎదుగకుంటా కుట్రలు చేసింది కడియం శ్రీహరి కదా అని ప్రశ్నించారు...?కార్యకర్తలకు ఎల్లప్పుడు



అందుబాటులో ఉంటా మీ కష్ట సుఖలలో పాలు పంచుకుంటాను.మీరు నాకు అండగా ఉండండి.నేను మీకు అండగా ఉంటానని,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి. బిజెపి అధికారంలోకి రావాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. దళిత బహుజనులకు బిజెపి పార్టీ అండగా ఉంటుందన్నారు. కష్టపడి పని చేసే కార్యకర్త కేరఫ్ అడ్రస్ ఉన్న రాజకీయ పార్టీ ఏదైనా ఉందంటే అది బిజెపి ఒకటే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్ గౌడ్, దొంగరి మహేందర్, నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్, మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య, మండల ప్రధాన కార్యదర్శి రాజోజు నర్సింహాచారి, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వినర్ కె శివకుమార్, బీజేపీ బిజెవైఎమ్ మండల నాయకులు రామగిరి గణేష్ ఇల్లేందుల భాస్కర్, మూఢ అన్వేష్ నాగపురి రమేష్ దండు నాగరాజు రాజోజు బ్రాహ్మాచారి. జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్ ఘడ్ మావోయిస్టు ఎన్కౌంటర్ పై న్యాయ విచరణ జరిపించాలి

**తరంగాలు న్యూస్ తొర్రూర్**

దేశంలోని ఖనిజ సంపదను బహుళ జాతి సంస్థలకు అప్పగించడం కోసమే నరహంతక బిజెపి మోడీ అమిత్ షాలు ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో దండకారణంలోకి వేలాది సోల్జర్స్ బలగాలను దింపి అమాయక ఆదివాసి బిడ్డలను నిర్బంధించి తీవ్రంగా హింసిస్తూ హత్యలు చేస్తూ మరోపక్క మావోయిస్టు సభ్యులు పార్టీ అంతర్గత సమాచారం కొరకు చిత్రహింసలు పెట్టి కాల్చి చంపి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ ఎదురు కాల్పుల్లో మావోయిస్టు ఎన్కౌంటర్ అంటూ కట్టుకథలు అల్లుతున్నారు. హిడ్మా ఆపరేషన్ అంటూ ఒక విప్లవ కారుడి కోసం వందల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని ఇన్ ఫార్మర్ వ్యవస్థకు, పోలీస్ వ్యవస్థకు ఖర్చు చేస్తూ వృధా చేస్తున్నారు. నిజంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పాటుపడాలనే తపన పాలకవర్గాలకు ఉన్నట్లయితే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి. పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలి. పేదల అభివృద్ధి



ముఖ్యం కాదు కేవలం విప్లవకారులని అంతం చేయడమే ముఖ్యం అన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుంది. 15 రోజుల్లో 70 మందిని ఎన్కౌంటర్ పేరిట హత్య చేశామని అమిత్ షా పత్రిక ముఖంగా ప్రకటించడం సమాజం గమనించాలి . దేశంలో ఇంత శాతం విద్య ఇంత శాతం వైద్యం ఇంతమందికి ఉద్యోగాలు కల్పించామని 10 సంవత్సరాలలో చెప్పలేని మోడీ,అమిత్ షాలు ఆదివాసి బిడ్డల్ని 70 మందిని హత్య చేశామని చెప్పడం సిగ్గుచేటు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు మతోన్మాద పాసిస్టు బిజెపి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి వెంటనే చత్తీస్ ఘడ్అడవుల్లో తిష్టవేసి ఉన్న పోలీస్ బాలగాలని కుంబింగ్ ను నిలిపివేయాలి.అమాయక ఆదివాసీ బిడ్డల్ని భూటకపు ఎన్ కౌంటర్లో హత్య చేసిన పోలీసులకు శిక్ష పడేలా సుప్రీంకోర్టు న్యాయ మూర్తిచే న్యాయ విచారణ జరిపించాలి. చత్తీస్ ఘడ్ ఎన్ కౌంటర్లను అన్నీ విప్లవ శక్తులు, వామపక్షాలు విద్యార్థి యువజన మహిళ మరియు విద్య వేత్తలు,మేధావులు, కవులు, కళాకారులు ముక్తకంఠంతో కండించాలని పిలుపునిస్తున్నాం.

# గంజాయి సేవిస్తున్న యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

## -చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు సీఐ కుమార్, ఎస్సై అశోక్...



**తరంగాలు ప్రతినిధి / వెంకటాపురం :-**

మండల పరిధిలోని చొక్కాల నుంచి రాచపల్లి వెళ్ళు మార్గంలో స్మశాన వాటిక సమీపం వద్ద చర్ల నుంచి యువకులు నిషేధిత మత్తు గంజాయిని తీసుకువచ్చి తాగుతున్నారు అనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకొని ఆ యువకులను ప్రశ్నించగా వారు అనుమాన రీతిలో సమాధానం చెప్పుతూ, పారిపోయే ప్రయత్నం చేయగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు అదుపులోకి తీసుకున్నా అనంతరం ఆ 5గురు యువకులను స్టేషన్ కు తరలించి వివరాలు తెలుసుకొనగా వారు చర్ల ప్రాంతం నుంచి తీసుకువచ్చి ఇక్కడ సేవిస్తున్నట్టుగా తెలిపారు వాళ్ల అవసరాలు నిమిత్తం బయట ప్రాంతం నుంచి తీసుకువచ్చి అప్పుడప్పుడు అమ్ముతూ ఉంటామని తెలిపారు ఆ ఐదుగురు యువకుల నుంచి సెల్ ఫోన్లు అరకేజీ గంజాయిని స్వాధీన పరుచుకున్నారు వీరిపై కేసు నమోదు చేసి సీఐ కుమార్ ఆధ్వర్యంలో విచారణ జరుపుతున్నారు ఇలాంటి చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తే కఠిన చర్య తీసుకోడుతుందని, యువత మత్తుకు బానిసై చెడు మార్గంలో వెళ్లి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలిపారు.

# పార్లమెంట్ లో ప్రజా గొంతుకనై ప్రశ్నిస్తా

## -ఖమ్మం బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా**

కారేపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు.తెలంగాణా ప్రయోజనాలు కాపాడేందుకు పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుకనై ఉండేందుకు మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపించాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఓటర్లను అభ్యర్థించారు.ఇప్పుడు కష్టపడి గెలిపించండి ఐదేళ్లు మీకు అండగా ఉండి, కార్యకర్తలను కాపాడుకుంటానని అన్నారు.బూత్ స్థాయిలో రాత్రి బవళ్ళు సైనికుల్లా పని చేసే తనను గెలిపించాలన్నారు. ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ మోసాన్ని వివరించి, చైతన్య పర్చాలన్నారు.10 ఏళ్ళు కేసీఆర్ నిర్దేశకత్వం లో బ్రహ్మాండమైన అభివృద్ధి చేసుకున్నామని , కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనం వల్ల రాష్ట్రం సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు. ప్రజల్ని అంటిపెట్టుకొని, పని చేయలన్నారు. తెలంగాణ కు పూర్వ వైభవం రావాలంటే బీఆర్ ఎస్ అభ్యర్థులు గెలవాలన్నారు.తెలంగాణ ప్రజలను కాంగ్రెస్



మోసం చేసిందన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ నామను చారిత్రాత్మకంగా గెలిపించుకోవడం ద్వారా బీఆర్ ఎస్ పార్టీ కి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడడం ఒక్క బీఆర్ఎస్ వల్లనే సాధ్యమవు తుందన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు ను గెలిపించుకోవడంద్వారా పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సమర్థవంతంగా పని చేసే నామ నాగేశ్వరరావు గెలిస్తేనే తెలంగాణా హక్కులు కాపాడబడతాయని చెప్పారు. కాంగ్రెస్ ను తరమికొట్టి, తెలంగాణా ను రక్షించుకోవాలని అన్నారు ఇంటింటికి వెళ్లి నామ విజయానికి కృషి చేయాలని పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ అన్నారు. జెట్పీటీసీ జగన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బత్తుల శ్రీనివాసరావు , ఉన్నం వీరేందర్, ఎంపీటీసీ మూడ్ జ్యోతి, నర్సింగ్ శ్రీనివాసరావు, గౌసుద్దీన్, హన్మకొండ రమేష్, దొంతెన రవీందర్, శంకర్ తదితరులు తో పాటు నామ సేవా సమితి నుంచి తాళ్లూరి హరీష్, సరిపూడి గోపి, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్,బిఆర్ఎస్ కు బిగ్ షాక్

## -మాజీ ఎంపిపి ఆధ్వర్యంలో బిజెపి లోకి చేరికలు..



**తరంగాలు ప్రతినిధి/రాయపర్తి**

రానున్న పార్లమెంటు ఎన్నికల ముందు అధికార కాంగ్రెస్ పార్టీకి, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ కి బిగ్ షాక్ తగిలింది.ఆదివారం రాయపర్తి మండలం ఊకల్లు గ్రామంలో మాజీ ఎంపిపి నాగపురి రాంబాబు ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి బిజెపి పార్టీ లో చేరారు.పార్టీలో చేరిన వారికి రాంబాబు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్ళీ దేశానికి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని అన్నారు.పార్టీలో చేరిన వారు బండపల్లి యాకయ్య, పాల రాంమూర్తి ,కత్తి వెంకన్న,దీకొండ నరహరి,దికోండ, రత్నాకర్,దామర శెట్టి లచ్చయ్య,ఆగయ్య, శ్రీరాములు,యాకయ్య,సాయిలు వీరితో పాటు దాదాపు 20మంది పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సినియర్ నాయకులు మురళి మనోహర్,పెద్దోజ్ వీరబ్రహ్మం,బాల్లె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేసేంత వరకూ వెంటాడి వేటాడుతాం

## - బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**



ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడి, వేటాడతామని బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నామ మాట్లాడారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడతామని, పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉండి, మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని, ప్రజలు కాంగ్రెస్ మోసాన్ని గ్రహించారని, ఈ ఎన్నికల్లో పొరపాటును సరిదిద్దుకుని, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కేసీఆర్ బస్సు యాత్రను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హత్య, దాడుల సంస్కృతిని పార్టీ జిల్లా అధ్యక్షుడు , ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖండించారు. నామ నాగేశ్వరరావు గెలవబోతున్నారన్న సంగతి తెలిసి డైవర్ట్ రాజకీయాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఎవరెన్ని చేసినా నామ గెలువును అడ్డుకోలేరని చెప్పారు. ఇంకా విలేకరుల సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు వీరన్న, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# విద్యుత్ షాక్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం.





**తరంగాలు ప్రతినిధి / వెంకటాపురం :-**

మండల పరిధిలోని ఎదిర గ్రామపంచాయతీ యాకన్న గూడెం గ్రామంలో విద్యుత్ షాక్ సర్క్యూట్ తో గోగులపాటి రాణి కి చెందిన పూరిల్లు దగ్ధమైపోయింది చిన్నపాటి కిరాణా షాప్ తో కూతుర్ని చదివిపిస్తూ ఎంతో కష్టపడుతూ జీవితాన్ని కొనసాగిస్తున్న ఆమె ఇల్లు విద్యుత్ షాక్ సర్క్యూట్ తో కాలిపోవడంతో కన్నీరు మున్నీరుగా ఏడుస్తుంది
కరోనా సమయం లో భర్త చనిపోవడంతో పూర్తి బాధ్యత తీసుకొని కష్టపడుతూ జీవితాన్ని కొనసాగిస్తున్న తన ఇల్లు కాలి తీవ్ర నష్టాన్ని కలిగించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది దయచేసి ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె పత్రిక ముఖముగా వేడుకుంటుంది దీన్ని గమనించిన చుట్టుపక్కల ప్రజలు ఒక్కసారి గా గుమ్మికూడి నీళ్లతో ఆ మంటలను ఆర్పి, ఆమెకి ధైర్యం చెప్పారు.

**గ్రామ యువకుడు యాక జగన్ :-**

మా ఏజెన్సీ ప్రాంతంలో కచ్చితంగా ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు
ప్రతి సంవత్సరం మా ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయని రూపాయి రూపాయి కూడ పెట్టుకొని కట్టుకున్న ఇల్లు లు కాలీపోతుంటే చూసి తట్టుకోలేకపోతున్నాము అని ఇంకా మేము ఇలాంటి సంఘటనలు ఎదురుకోలేక పోతున్నాం అని దీనికి ప్రభుత్వం స్పందించి మా ఏజెన్సీ ప్రాంతంలో ఒక ఫైర్ స్టేషన్ ని తొందరగా ఏర్పాటు చేయాలని కోరారు.

# ఎన్నికల శంఖరావం మోగించిన పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి



**తరంగాలు-జడ్చర్ల**

ఫతేపూర్ మైసమ్మ తల్లిని దర్శించుకుని నవాబ్ పేట్ మండలంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన చల్లా వంశీచందర్ రెడ్డి మరియు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి...దేశంలో పార్లమెంట్ ఎన్నికలు పురస్కరించుకొని నేడు నవాబ్ పేట్ మండలంలోని ఫతేపూర్ మైసమ్మ తల్లిని పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి మరియు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు...సందర్భంగా వంశీచంధ్ రెడ్డి, ఎమ్మెల్యే కలిసి జెండా ఊపి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.

# నూతన ఆంజనేయ స్వామి,ముతులమ్మ తల్లి, బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవంలో

## - మానుకోట కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ .



**తరంగాలు /డోర్నకల్**

డోర్నకల్ మండల కస్న తండా గ్రామ పంచాయితీ శివారు చీమ్న తండా లో ఉత్సవ కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు నూతన ఆంజనేయ స్వామి,ముతులమ్మ తల్లి, బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ ... ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ జూలకంటి సీతారాం రెడ్డి, నాయకులు తాళ్లూరి గంగాధర్, లాలు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డిఎస్ జగదీష్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు...

# వినోదన్న విజయానికి స్త్రీ శక్తి శపథం

**-బీజేపీ మహిళా సదస్సుకు అపూర్వ స్పందన**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

అభ్యుదయవాది, సేవా తత్పరుడు, విద్యాధికుడు అయిన ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయం నియోజకవర్గ అభివృద్ధికి అత్యంత అవసరమని బీజేపీ మహిళా మోర్చా సదస్సులో స్పష్టంచేశారు. తాండ్ర విజయం కోసం వచ్చే 20 రోజులు ఎడతెగని కృషి చేయాలని నిశ్చయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు స్వచ్ఛందంగా ఈ సమావేశానికి తరలివచ్చారు. వినోద్ రావు క్యాంపు కార్యాలయ ఆవరణలో జరిగిన రాష్ట్ర మహిళా మోర్చా శక్తి సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధా పాటిల్, కార్యదర్శులు విజయా రెడ్డి, నందికొండ గీతారెడ్డి తదితరులు ప్రసంగిస్తూ ఈ సారి ఖమ్మంలో కమలం ఖాయమని అన్నారు. గత ప్రభుత్వాలు 14 కోట్ల గ్యాస్ కనెక్షన్స్ మాత్రమే ఇస్తే, మోడీ జీ అధికారంలోకి వచ్చాక 41కోట్ల గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చారని శిల్పా రెడ్డి అన్నారు. అనేక పథకాలు ప్రవేశపెట్టి మహిళా లోకం అభ్యున్నతికి పాటుపడుతున్న ఘనత మోడీ జీ దని ఆమె చెప్పారు.
తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను నమ్మవద్దని రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మహిళలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ మహిళా మోర్చా కన్వీనర్ సరస్వతి, గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ మాట్లాడుతూ మహిళాభ్యున్నతి విషయంలో మోడీ జీ ఘనతను యావత్ భారతం కలకాలం గుర్తు ఉంచుకుంటుందని చెప్పారు. మహిళలకు పది లక్షల డ్వాక్రా రుణాలు తీసుకొచ్చిన ఘనత నరేంద్రమోది కే దక్కుతుంది అన్నారు. మూడు వందల ముప్పై రూపాయలతో రెండు లక్షల మహిళా జీవిత భీమా తీసుకొచ్చిన ఘనత కూడా మోడీ దే అన్నారు. మహిళా మోర్చా శక్తి సమ్మేళనానికి తరలివచ్చిన వారి ఉత్సాహం చూస్తే బీజేపీ విజయం ఖాయమయ్యిందని తాండ్ర వినోద్ రావు అన్నారు. మోడీ జీ అనేక వినూత్న పథకాలు ప్రవేశపెట్టి మహిళాభ్యున్నతికి పాటుపడ్డారని అయన అన్నారు. గత పది సంవత్సరాలలో ఖమ్మం అభివృద్ధిని అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలు వారంటీ లేని గ్యారంటీలు ఇచ్చాయనిచెప్పారు. ఈ సారి మీరు వేసే ఓటు ఖమ్మం అభివృద్ధి వేస్తున్న ఓటు అని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పమ్మి అనిత, జిల్లా నాయకురాలు నీలిమ, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

-పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతీ ఒక్కరికి గుర్తింపు ఉంటుంది....
-కొత్త,పాత అనే తేడా లేకుండా అందరిని కలుపు కొని ముందుకు సాగాలి...
-మ్యానిఫెస్టో లోని 5న్యాయ సూత్రాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళాలి....
-వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి...





**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**

కొత్త,పాత అనే తేడా లేకుండా అందరిని కలుపుకొని ముందుకు సాగుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్, పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం హనుమకొండ హంటర్ కడాయి హెూటల్ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అధ్యక్షతన వర్ధన్నపేట నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్, పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎంపి అభ్యర్థి కడియం కావ్య హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులందరితో ఈనెల 24వ తేదీన సీఎం అనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభ తో పాటు కడియం కావ్య నామినేషన్ అంశాలపై చర్చించారు.కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, బూత్ ఇన్చార్జిలు, కన్వీనర్ల సమన్వయ కమిటీల కు నిర్దేశిస్తూ ప్రతి ఒక్కరూ ఆర్గనైజ్ చేసుకుంటూ సమర్థంగా నాయకులు కష్టపడి పార్టీలో అమలు చేయబోతున్న 5 న్యాయాలు, 25 పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి మన అభ్యర్థి కడియం కావ్య ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఇన్చార్జి , ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రచార కమిటీ, సోషల్ మీడియా, మీడియా కమిటీలను ఏర్పాటు చేసుకోవాలాన్నారు. ఎలాంటి బేషజాలు లేకుండా అందరూ కలిసి కట్టుగా పని చేసి, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు.మ్యానిఫెస్టో లోని 5న్యాయ సూత్రాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళాలన్నారు. దళితులు, మైనారిటీ ఓట్లను మనకు అనుకూలంగా మలచుకోవాలి.దళితులు, క్రిస్టియన్లు, ముస్లింలు ఎప్పుడు కాంగ్రెస్ వైపే ఉన్నారని అన్నారు. నాయకులు, కార్యకర్తలు ఒక్క ఎంపీ ఏ కాదు సమిష్టిగా పని చేసి రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే మన ప్రధాన లక్ష్యంగా పని చేయాలన్నారు.పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతీ ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు.24వ తేదీన జరగబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట పార్లమెంటు కోఆర్డినేటర్ కుందూరు వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు దొమ్మాటి సాంబయ్య, డిసిసిబి బ్యాంక్ చైర్మన్ మర్నెని రవీందర్ రావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆల్ రౌండ్ స్పోర్ట్స్ స్టార్

-క్రీడలకు పెద్దపీట, కోచ్ లకు ప్రోత్సాహం
-తాండ్ర వినోద్ రావు హామీ

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

స్వతహాగా క్రీడాకారుడు అయిన ఖమ్మం పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఆదివారం నాడు సర్దార్ పటేల్ స్టేడియం లో సందడి చేశారు. మార్నింగ్ వాక్ లో భాగంగా ఉదయాన్నే స్టేడియం చేరుకొని వాకింగ్ చేస్తూ వాకర్లను పలకరించారు. విద్యార్థి దశలో దాదాపు అన్ని ప్రధాన ఆటల్లో ప్రవేశం ఉన్న వినోద్ రావు గోల్ఫ్ లో జాతీయ స్థాయిలో అనేక టోర్నమెంట్ లలో పాల్గొని ప్రతిభ చూపారు. వారి కుమారుడు వినయ్ రావు రాష్ట్ర స్థాయి అథ్లెట్ కూడా. వినోద్ రావు ఆర్చరీ, బాస్కెట్ బాల్, టెన్నిస్, బాడ్మింటన్ కోర్టులలో దిగి కాసేపు ఆడి క్రీడాకారులతో, కోచ్ లతో మాట్లాడారు. తనకు క్రీడల ప్రాముఖ్యం తెలుసునని, వాకర్స్ కు, క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు తాను ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆటగాళ్ల జీవితాల్లో కోచ్ ల పాత్ర ఎంతో ఉందని, వారి సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని అన్నారు.పలువురు వాకర్లు తమకు మోడీ పట్ల ఉన్న అభిమానాన్ని తెలియజేయడం సంతోషం కలిగించిందని వినోద్ రావు తెలిపారు. వినోద్ రావు తో పాటు జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, 2టౌన్ అధ్యక్షులు తాజ్నోత్ భద్రం, అర్బన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాస్, భిక్షపతి చావా కిరణ్,రీగన్ ప్రతాప్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్
# రూములకు ఈవీఎంల తరలింపు

## -జిల్లా కలెక్టర్ వి పి గౌతం



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
అసెంబ్లీ సెగ్మెంట్లల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, ఇవిఎం ల మొదటి ర్యా డమైజేషన్ పిదప నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోదాం ఈవీఎంలు సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్లల్లో ఏర్పాటుచేసిన ఇవిఎం స్ట్రాంగ్ రూంలకు తరలింపు ప్రక్రియను ఆదివారం చేపట్టినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం తెరచి, ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ ల సహాయ రిటర్నింగ్ అధికారులకు, వారి వారి అసెంబ్లీ సెగ్మెంట్లకు కేటాయించిన ఇవిఎంలను స్ట్రాంగ్ రూంలకు టీఎస్ ఆర్టీసీ కార్గో సర్వీసుల్లో పటిష్ట భద్రతతో తరలించినట్లు ఆయన అన్నారు. ఖమ్మం, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి వైరాలోని బాలికల సోషల్ వెల్ ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో, మధిర సెగ్మెంట్ కు సంబంధించి మధిరలోని పాలిటెక్నిక్ కళాశాలలో, సత్తుపల్లి సెగ్మెంట్ కు సంబంధించి, సత్తుపల్లి లోని జ్యోతి నిలయం హైస్కూల్ లో స్ట్రాంగ్ రూంలు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో ఉన్న 5 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు మొదటి ఇవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన విధంగా ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ కు 440 బ్యాలెట్ యూనిట్లు, 440 కంట్రోల్ యూనిట్లు, 497 వివిప్యాట్లు, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ కు 359 బ్యాలెట్ యూనిట్లు, 359 కంట్రోల్ యూనిట్లు, 406 వివిప్యాట్లు, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ కు 312 బ్యాలెట్ యూనిట్లు, 312 కంట్రోల్ యూనిట్లు, 352 వివిప్యాట్లు, మధిర అసెంబ్లీ సెగ్మెంట్ కు 332 బ్యాలెట్ యూనిట్లు, 332 కంట్రోల్ యూనిట్లు, 375 వివిప్యాట్లు, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు 364 బ్యాలెట్ యూనిట్లు, 364 కంట్రోల్ యూనిట్లు, 411 వివిప్యాట్లు తరలించి, భద్ర పర్చడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, డిఆర్వో ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, తహశీల్దార్లు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బీజేపీ పార్టీ ప్రతినిధి వి. రాజేష్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి జి. పున్నయ్య, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. సత్యంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు కృష్ణ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా 23వ తేదీన జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ పోస్టర్ రిలీజ్



**తరంగాలు-వనపర్తి**
ఈ నేల 23 వ తేదీన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల లో భాగంగా నాగర్ కర్నూల్ లో జరిగే భారీ బహిరంగ సభ కు వనపర్తి జిల్లా నుంచి అని గ్రామల నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ నారాయణ, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న,తలకంటి వెంకటేశ్వర్లు, ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు రాములు,పి రాములు,సంజివ రెడ్డి, రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శుభకార్యాలలో కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ రాజు..

**తరంగాలు-మేడ్చల్**



ఈరోజు మేడ్చల్ జిల్లాలో జరిగిన వివిధ శుభకార్యాలు, గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు, శంభీపూర్ రాజు. ఈ సందర్భంగా నూతన వధూవరులను వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రథోత్సవ ఉత్సవల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ..



**తరంగాలు -చారగొండ**
శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ రోజు తెల్లవారుజామున అంగరంగ వైభవంగా..చారగొండ మండలం సిరసనగండ్ల గ్రామం శ్రీరామ చంద్ర ఆలయం లో నిర్వహించిన,రథోత్సవ ఉత్సవల కార్యక్రమంలో..ముఖ్య అతిథులుగా పాల్గొని.ప్రత్యేక పూజలు నిర్వహించి, రథాన్ని లాగి భక్తులను ఉత్తేజపరిచి,శ్రీరామ గట్టు పై స్థానిక నాయకులను కమిటీ సభ్యులను సన్మానించిన..బి
ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ..

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి

## -నలుగురికి తీవ్ర గాయాలు

**తరంగాలు /డోర్నకల్**
అతివేగంగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన డోర్నకల్ శివారు గ్యాస్ గోడౌన్ సమీపంలో జరిగింది ఈ సంఘటనకు సంబంధించి ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి డోర్నకల్ వైపు నుండి మహబూబాబాద్ వైపు వెళుతున్న ద్విచక్ర వాహనము ఉయ్యాలవాడవైపు నుంచి డోర్నకల్ వస్తున్నాయి ద్విచక్ర వాహనము ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో డోర్నకల్ మండలం వెన్నారం శివారు రాము కుంట తండాకు చెందిన తేజావత్ యశ్వంత్ 23 అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు వెన్నారం శివారు రామకుంట తండాకు చెందిన మంగీలాల్ ఖమ్మం జిల్లా కాశిరాజ గూడెం సమీపంలోని అరకోడు తండాకు చెందిన మోహన్ లకు తీవ్ర గాయాలు కాగా పార్వతి అనుశాలకు స్వల్ప గాయాలు అయ్యాయి విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను వివరాలను సేకరించారు గాయపడ్డ క్షతగాత్రులను 108 ద్వారా ఎస్ఐ మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు



అతివేగంగా ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## బిజెపిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### - మానుకోట జిల్లా ఎస్సీ జనరల్ సెక్రెటరీ దారిల్లి సంజయ్

**తరంగాలు / నరసింహుల పేట**



భారతీయ జనతా పార్టీ ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ ఎంపీ బరిలో ఉన్నారు మోడీ 450 సీట్లతో మళ్లీ మూడోసారి మోడీ సర్కార్నిని క కోరుకుంటున్నారు దేశం మోడీ వైపు చూస్తుంది అదేవిధంగా యువత మోడీ గారి కోసం ఈసారి అత్యధిక మెజారిటీతో అజ్మీర సీతారాం నాయక్ గెలిపించాల్సిందిగా కోరుకుంటున్నాం.

## మరిపెడ పట్టణ కేంద్రంలో భారీ వర్షం

**తరంగాలు /మరిపెడ**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలో ఎండలతో సతమత వుతున్న ప్రజలకు ఆదివారం సాయంత్రం కురిసిన వర్షం తో వాతావరణం ఒక్కసారి చల్లబడింది. మరి కూడా మరిపెడ పట్టణ కేంద్రంలో భారీ వర్షం కురిసింది.

# జన జాతర సభను విజయవంతం చేయాలి

**-బీజేపీ లాంటి మతత్వ పార్టీ నుండి దేశాన్ని కాపాడుకోవాలి...**
**-బీజేపీ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దు...**
**-కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు...**
**-వరంగల్ ఎంపిగా కడియం కావ్య ను భారీ మెజారిటీతో గెలిపించాలి...**





**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**
హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమావేశం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షత నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 24 న మడికొండ లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనే వరంగల్ పార్లమెంట్ జన జాతర సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులు ప్రతి డివిజన్ నుండి 1000 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ముఖ్యమంత్రి సభలో తరలివచ్చేలా చూడాలని అన్నారు. బీజేపీ లాంటి మతత్వ పార్టీ నుండి దేశాన్ని కాపాడుకోవాలాన్నారు. భారతీయ జనతా పార్టీ పదేళ్ల పాలనలో తెలంగాణకు ఎం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. అన్ని కులాలు, మతాలతో కూడుకున్న సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ అని,కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో పాంచ్ న్యాయ్ తో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని చెప్పారు.కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు.బీజేపీ నాయకులు మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రాబోయే పార్లమెంటు ఎన్నికలలో వరంగల్ ఎంపిగా డాక్టర్ కడియం కావ్య ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన నెహ్రూ కుటుంబానికి అండగా నిలుద్దామని అన్నారు.దేశంలోనైనా.. రాష్ట్రంలోనైనా అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. అందుకు కేంద్రంలో నరేంద్ర మోడీని గద్దె దింపి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలనీ కోరారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసుకోవాలని అన్నారు.ముఖ్యంగా ఈ నెల 24 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే వరంగల్ పార్లమెంట్ జన జాతర సభలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు , అభిమానులు పెద్ద ఎత్తులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు కూచన రవళి, సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పోరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, ఎస్, సి డిపార్టుమెంటు నేషనల్ కో-ఆర్డి నేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, నల్ల సత్యనారాయణ, బొంత సారంగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

**తరంగాలు /నడికూడ:**

నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం శనివారం రాత్రి ప్రధానోపాధ్యాయ అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హన్మకొండ జిల్లా అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజర్ ఆఫీసర్ రాధ విచ్చేశారు. ఈ కార్యక్రమానికి అచ్చ సుదర్శన్ సభాధ్యక్షులుగా వహించగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీనివాస్ రెడ్డి, రాధ, అంగన్వాడి సూపర్వైజర్ రోజా రమణి సరస్వతీమాతకు పూలమాల జ్యోతి ప్రజ్వలన చేశారు. కమ్యూనిటీ మొబిలైజర్ ఆఫీసర్ రాధ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోనే చర్లపల్లి ప్రాథమిక పాఠశాల కార్పొరేట్ పాఠశాలకు దీటుగా పనిచేస్తుందని విద్యార్థులు బాగా చదువుతున్నారని, అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించినట్లయితే విద్య తప్పకుండా వస్తుందని అన్నారు. అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల యొక్క ప్రతిభను గుర్తించడానికి విద్యార్థులచే మరియు తల్లిదండ్రులచే సభా వేదిక మీదనే మాట్లాడించి ఆ పాఠశాల, ఉపాధ్యాయుల ఏ విధంగా చదువు చెపుతున్నారని తల్లిదండ్రుల ద్వారా విద్యార్థుల ద్వారా తెలుసుకొని ఉపాధ్యాయులను విద్యార్థులను మరియు తల్లిదండ్రులను అభినందించారు. ఇప్పుడు ఉన్నట్టుగానే తల్లిదండ్రుల ప్రోత్సాహం ప్రభుత్వ పాఠశాల పై ఎప్పటికీ ఉండాలని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి పిల్లలకు ఉపాధ్యాయులు ఆల్ రౌండ్ డెవలప్మెంట్ నేర్పిస్తారని, విద్యార్థులు చదివిన చదువు నిజజీవితంలో విద్యార్థులకు ఏ విధంగా ఉపయోగ పడుతుందనే విషయాన్ని ఈ ఉపాధ్యాయులు ప్రయోగాత్మకంగా కూడా మీ పాఠశాలలో బోధిస్తున్నారని వారి యొక్క క్రియేటివిటీని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లలు చాలా ఆరోగ్యవంతంగా ఉంటారని, అదేవిధంగా ఐఏఎస్ ,ఐపీఎస్ ఆఫీసర్లు కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివేవారు అని, ఉదాహరణ విద్యాశాఖ కార్యదర్శిగా పనిచేస్తున్న బుర్ర వెంకటేశం అని అన్నారు. కాబట్టి తల్లిదండ్రులందరూ వచ్చే విద్యా సంవత్సరం పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను ఇస్తానని హామీ కూడా ఇచ్చారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ముఖ్య అతిథులను తల్లిదండ్రులను, గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. విద్యార్థిని విద్యార్థులకు డ్యాన్సులు మరియు నాటకీకరణ నేర్పించిన విద్యా వాలంటీర్లు పరిషవేణి జ్యోతి, బాబురావు లను ముఖ్య అతిధులు ఘనంగా సన్మానించారు.



చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

**చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే**

చర్లపల్లి ప్రాథమిక పాఠశాల యాన్యువల్ డే సందర్భంగా ప్రీ స్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి కమ్యూనిటీ మొబిలైజర్ ఆఫీసర్ రాధా మేడం విద్యార్థిని విద్యార్థులకు ప్రీ స్కూల్ సర్టిఫికెట్ అందించి వారిని మరియు అంగన్వాడీ టీచర్స్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజర్ ఆఫీసర్ రాధా, అంగన్వాడి సూపర్వైజర్ రోజా రమణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ కందికట్ల రమ విద్యా వాలంటీర్లు పరీక్ష వేణి జ్యోతి బాబురావు, అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య, తాళ్లపల్లి మంజుల, శీలం సరిత, ఆయాలు అరుణ, సుశీల, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




కమ్యూనిటీ మొబిలైజర్ ఆఫీసర్ రాధా

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## -నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్



**తరంగాలు /నడికూడ:**

నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామం లో కీ,,శే,, తలగంప గోపాల్-ప్రమీల ఏకైక పుత్రిక మౌనిక-విజేందర్ పెళ్లి వేడుకకు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించిన నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కమిటీ అధ్యక్షుడు జుంకజువ్వ కుమారస్వామి, సీనియర్ నాయకులు పాడిప్రతాప్ రెడ్డి, తలగంప రాజు, ఆవుల రవీందర్, కేశిరెడ్డి క్రిష్ణారెడ్డి, సురావు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై వాలుతున్న విద్యుత్ తీగలు



**తరంగాలు- మాక్లూర్**

మండల కేంద్రం నుంచి సింగంపల్లి గ్రామనీకి వెళ్ళే దారిలో విద్యుత్ తిగాలు రోడ్డుపై కిందికి వాలుతున్నాయి. స్థానిక రైతులు గమనించి విద్యుత్ అధికారులకు పోన్ చేయగానే వచ్చి రోడ్డుపై కిందికి వచ్చిన తీగలను తొలగించారు. త్వరగా తీగలను సరి చేయాలని రైతులు కోరుతున్నారు.

# అంతర్ జిల్లా చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు



**తరంగాలు-కమ్మర్ పల్లి**

మండల కేంద్ర శివారులోని బ్రహ్మంగారి గుట్ట వద్ద 63వ నంబర్ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్ పోస్ట్ వద్ద ఆదివారం ఎంపీడీవో చింత రాజా శ్రీనివాస్ వాహన తనిఖీలు నిర్వహించారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా సరిహద్దు మండలమైన కమ్మర్ పల్లి శివారులో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్ పోస్ట్ వద్ద చెక్ పోస్ట్ సిబ్బందితో కలిసి ఆయన వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులతో మాట్లాడి వాహనానికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహనదారులు రూ.50వేలకు మించి నగదును వెంట ఉంచుకోవద్దని, అంతకంటే ఎక్కువ నగదు ఉంటే అందుకు సంబంధించిన పత్రాలను వెంట తెచ్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన వాహన యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చెక్ పోస్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కాంతులు నిలిపివేస్తే చర్యలు



**తరంగాలు-నసురుల్లాబాద్**

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో జరుగుతున్న జాప్యంతో రైతులు అవస్థలు పడుతున్నారంటూ శనివారం బీర్కూర్ ఆందోళన చేపట్టడంతో ఆదివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు బీర్కూర్ సహకార సంఘం కార్యాలయంలో విచారణ చేపట్టారు. కేంద్రాలను సత్వరం ప్రారంభించాలని ఈమేరకు అధికారులను ఆదేశించారు. అలాగే సిద్ధి వినాయక రైస్ మిల్లులో ధాన్యం కొలతలపై విచారణ చేపట్టారు. సహకార సంఘం వారు కొనుగోలు చేసిన ధాన్యం సిద్ధి వినాయక రైస్ మిల్లులో ధాన్యం తరుగు వస్తుందని రైతులు తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. దీనితో జిల్లా పౌరసరఫరాధికారి, కొలతల అధికారి సిద్ధి వినాయక రైస్ మిల్లులో విచారణ చేపట్టారు. బరంగెడ్గి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.

# శరపంజరం మూవీ హిట్ అయితది

## -మెపా అధ్యక్షులు,కుటుంబ సభ్యులు..


**తరంగాలు /నడికూడ:**

రెండు సంవత్సరాలుగా అహర్నిశలు కష్టే ఫలంగా కష్ట నష్టాలను భరించుకుంటూ, మూవీ బృందం అద్భుతంగా చేసి తెరపైకి తీసుకోవచ్చిన శరపంజరం మూవీ ని ప్రేక్షకులు బాగుందని,హిట్ అయితదని కిదాభిస్తున్నారు. శరపంజరం మూవీలో గంగిరెద్దుల అబ్బాయి-జోగిని అమ్మాయి కథను ఎంచుకోవడంలోనే ఇది గ్రామ ప్రజల మధ్యన జరిగిన కథగా అనిపిస్తోంది ఈ మూవీ దృశ్య కావ్యంగా నిలిచిపోతుందని ఈ మూవీలో పాటలు, నటన, హాస్యం, బాధలు అన్నీ కలిపి నటించిన శరపంజరం మూవీ అద్భుతంగా ఉంది. నీలాల నీ కళ్ళు నను చూస్తుంటే చాలూ. బ్రతికేస్తానమ్మో నూరేళ్ళు అద్దాల చెక్కిళ్లు అదిరే నీ అధరాలు..అరెరెరే నీ ఒళ్లే హరివిల్లు..పాటకు సంగీతం ప్రాణం పోస్తూ,సింపుల్ గా చింపేశారు మల్లిక్ ముదిరాజ్. ఈ పాట సినిమాకి హైలైట్ గా ఉంది. సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చారని,ఈ సినిమా సూపర్ హిట్ అని,ఈ మూవీలో నటించిన వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నామని, ఈ సినిమాను ప్రతి ఒక్కరు చూసి వారికి సపోర్ట్ గా నిలిచి ఆదరించాలని, ఈ చిత్రం యూనిట్ భవిష్యత్తులో మరెన్నో మూవీలు తీయాలని,ఈ మూవీకి అవార్డులు రావాలని కోరుకుంటున్నామని మెపా రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, మెపా కుటుంబ సభ్యులు తెలిపారు.




# బాల్య స్నేహితురాలికి సేవానిధి చేయూత

## -బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం
## -అందరికీ ఆదర్శం సేవా నిధి మిత్ర బృందం



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన బీష్పాక శాంత బాబు దంపతుల పెద్ద కూతురు స్వాతి (31) అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందింది. బాబు స్థానిక గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికుడు కాగా, శాంత దినసరి కూలీ పనులు చేస్తూ ఉంటారు. కూతురు మృతి వార్త తెలుసుకున్న శాంతమ్మ చిన్ననాటి క్లాస్మేట్స్ సేవా నిధి మిత్రబృందం సభ్యులు ఆదివారం బాధిత కుటుంబాన్ని సందర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని సానుభూతి తెలిపారు. స్వాతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.5116 లను ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవ నిధి మిత్రబృందం ప్రతినిధులు సెర్ప్ సిసి గోలి కొమురయ్య, నల్లబెల్లి మాజీ సర్పంచ్ ముత్యం సంపత్, సీనియర్ పాత్రికేయులు గజ్జల శ్రీనివాస్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డి.ఈ. మాలోత్ సుందర్, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ చైర్మన్ చిరునోముల కృష్ణమూర్తి, ఆరెల్లి శ్రీనివాస్, బిర్రు యాకయ్య, మిర్యాలగూడ మంజుల, ఆశ వర్కర్ పూలమ్మ ,వార్డు మెంబర్ బిర్రు గోపాల్ ,మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధపు ప్రచారాలు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నైజం

**-వైస్ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి**



తరంగాలు-ఆమనగల్లు

కల్వకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ తన రాజకీయ జీవితంలో ఏనాడు వాస్తవాలు మాట్లాడరని అది ఆయన నైజమని కల్వకుర్తి ప్రజలందరికి తెలుసునని ఆమనగల్లు ఎంపీపీ అనితవిజయ్, వైస్ఎంపీపీ జక్కు అనం త రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ లు అన్నారు. అబద్దపు మాటలతో ప్రజావిశ్వాసాన్ని కోల్పోయి ప్రజల చే తిరస్కరించబడ్డ ఆయనలో మార్పు రాలేదని వారు పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అనితవిజయ్, అనంత రెడ్డి, జగన్ లు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పై తీవ్ర స్లాం యిలో మండిపడ్డారు. ఇటీవల బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి, ఆకుతోటపల్లి ఎంపీటీసీ నిట్టమంగమ్మ నారాయణ లు తిరిగి బీఆర్ఎస్ కు వస్తామని తనకు ఫోన్ చేస్తున్నారు. పార్టీలోకి తీసుకుందామా వద్దా అం టూ ఆమనగల్లు లో జరిగిన బీఆర్ఎస్ సమావేశంలో జైపాల్ యాదవ్ ఆపార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన తీరు ను వారు దుయ్యబట్టారు. బీఆర్ఎస్ కు భవిష్యత్తు లేదని గ్రహించి, పార్టీ విధానాలు నచ్చకే తనతో పాటు ఆకుతోటపల్లి ఎంపీటీసీ మంగమ్మనారాయణ లతో పాటు అనేక మంది పార్టీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరడం జరిగిందని అనంత రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ పార్టీలోకి పోదామని జైపాల్ యాదవ్ తమను రమ్మని కోరగా తాము తిరస్కరించినట్లు తెలిపారు. బీజేపీతో చర్చలు ఫలించక ఆ పార్టీలో ఉండిపోయిన జైపాల్ యాదవ్ మనోవేధనకులోనై తమపై తప్పుడు ఆరోపణ చేయడం సరికాదన్నారు. అబద్దాలతోనే జైపాల్ యాదవ్ ప్రజల విశ్వసనీయత కోల్పోయారని వారు ఆరోపించారు. విలేఖరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణనాయక్, మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వస్పుల మానయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకుడు కాలే మల్లయ్య, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . గండికోట మల్లేశ్. నాయకులు విజయ్లాథోడ్, కొండల్, శేఖర్, సాయిలు యాదవ్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి ముఖ్యం

**- మోసపూరిత వాగ్దానాలు, స్వార్ధ రాజకీయాలు కాదు : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**

తరంగాలు-కుత్బుల్లాపూర్

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు.ఈరోజు 129 - సూరారం కాలనీ డివిజన్ టీఎస్ఐఐసి కాలనీలో జరిగిన చేరికల కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, టీఎస్ఐఐసి కాలనీ మాజీ అధ్యక్షులు నేతి రాజు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద బిఆర్ఎస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హామీలను మించి అభివృద్ధి చేశామని, కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని కుంటు పరిచారని రానున్న రోజుల్లో కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. ఈ



కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్దిక్, నాయకులు చెక్క సురేష్ బాబు, సాయిబాబా, రోషన్, రహమాన్, సాంబశివరావు, జనార్దన్ రెడ్డి, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి చెందింది

**-మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**
**-మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్**
**-ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత**

తరంగాలు-నెల్లికుదురు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే తెలంగాణ చందు గాని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్లమెంటరీ ఎన్నికల భాగంలో సన్నాహక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా నిధులు కేటాయించి తెలంగాణను సమగ్రంగా అభివృద్ధి చెందినందుకు అడుగులు వేసిందని అన్నారు కేసీఆర్ రైతుల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి కోట్లాది రూపాయలను కేటాయించి రైతుల అభివృద్ధి కోసం పెద్దపీట వేసినాడని అన్నారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక రైతుకు పెట్టుబడి ఎక్కువ ఇస్తానని చెప్పి ఇంతవరకు అసలు ఇచ్చిన దాఖలు లేవని అన్నారు. రైతులను రుణాలు తీసుకోండి డిసెంబర్ 9న మాఫీ చేస్తాను అని చెప్పి నేటి వరకు అటు రుణాలు మాఫీ చేయకపోవడం విచారకరమైన ఉన్నారు. రేవంత్ రెడ్డి సీఎం కావడం కోసం మాస పూరిత మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారం కి వచ్చారు. తప్ప రైతుల అభివృద్ధిని పట్టించుకోవడం దాఖలు లేవని అన్నారు ఇటీవల జిల్లా కేంద్రానికి సీఎం వస్తే కనీసం జిల్లా



అభివృద్ధి కోసం ఏం కేటాయించకపోవడం దారుణం అని అన్నారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్ వస్తే కోట్లాది రూపాయల నిధులు ప్రకటించి విద్యా వైద్య తోపాటు అన్ని రంగాల అభివృద్ధి కోసం ప్రకటించారని అన్నారు. సీఎం నా ప్రాంతానికి వస్తే మా బ్రతుకులు మారతాయని ప్రజలు చూస్తే కనీసం ఏమి కేటాయించకపోవడం ప్రజల్లో ఆందోళన మొదలైందని అన్నారు. గతంలో సీఎం ఎప్పుడు వస్తాడని ప్రజలు ఎదురు చూసేవారని అన్నారు కానీ ఈ సీఎం సుమారు గంట పాటు ప్రజలు లేకపోవడంతో కొంత సమయం తీసుకుని సమావేశానికి హాజరయ్యారని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా మాలోతు కవిత కు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా కోరినట్లు తెలిపారు. గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్కు ఓటు ఎందుకు వేశామని అంటున్నారని తిరిగి మళ్లీ బి ఆర్ ఎస్ కే పట్టం కడదామని ప్రజలు తెలుపుతున్నారని అన్నారు. కావున కార్యకర్తలు కష్టపడి గ్రామాలలో అధిక మెజార్టీ ఎంపీ అభ్యర్థికి ఓటు వేయించాలని కోరినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ లో చేరిన మునుగోడు ఎంపీపీ..

**- పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం..**

తరంగాలు-మునుగోడు

మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ బిఆర్ఎస్కు రాజీనామా చేసి ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక క్యాంప్ కార్యాలయంలో తమ అనుచర వర్గంతో కాంగ్రెసులో చేరగా వారికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్టీ కడువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ,



రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండి అధికారంలో అనుభవించారే తప్ప ప్రజా సమస్యలను పరిష్కరించింది ఏమీ లేదని మండపడ్డారు . పేదల రాజ్యం రావాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రజలంతా కాంగ్రెస్లో చేరేందుకు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలిపారు. ఎంపీపీ తో పాటు కాంగ్రెస్లో చేరిన వారు పాల్వాయి జనియర్ గోవర్ధన్ రెడ్డి, పందుల యాదయ్య, కొమ్ము కృష్ణయ్య, మండల కేంద్రంలోని వివిధ వార్డులకు చెందిన వందమంది నాయకులు కాంగ్రెస్ లో చేరారు . ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వేంరెడ్డి జితేందర్ రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,

# ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి



తరంగాలు -పాలమూరు

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ ( టి ఎస్ ఎస్ ఓ) అధ్యక్షుడు మీసాల లక్ష్మీ నివాస్ అన్నారు. ఆదివారం శ్రీనివాస కాలనీలో ఓటు హక్కు వినియోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతి యువకులతో పాటు ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని సుపరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థులు. యువకులు ప్రతిజ్ఞ చేయించారు. ప్రలోభాలకు ఓటర్లు ప్రభావితమైతున్నారని ఫలితంగా అర్హులైన వారిని ఎన్నుకోవడం లేదన్నారు ప్రతి ఒక్కరు తమ ధర్మాన్ని గుర్తించేలా విద్యావంతులు ఓటర్లలో చైతన్యం తేవాలన్నారు .ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఓ వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల లక్ష్మీ నివాస్ మాట్లాడడం జరిగింది. టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకులు కర్రే సుదర్శన్ , మహి పాల్ రెడ్డి, ఆదర్శ్, శ్రీశైలం, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో జోరు పెంచిన అరుణ

**- మహబూబ్ నగర్ వీరన్న పేటలో బీజేపీ ఎంపీ అభ్యర్థి అరుణ ఇంటింటి ప్రచారం**
**- ప్రచారంలో భాగంగా కాలనీ వాసులను పలకరిస్తూ బిజెపి కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్తించిన అరుణ.**
**- అరుణ ప్రచారానికి అపూర్వ స్పందన**
**- బ్యాండు మేళాలతో ఘన స్వాగతం పలికిన స్థానికులు, బీజేపీ నాయకులు**



తరంగాలు-పాలమూరు

పాలమూరులో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఆ విషయంలో బీజేపీ మరో అడుగు ముందుంది. ఎంపీ అభ్యర్థి అరుణ ఆధ్వర్యంలో ఆ పార్టీ ప్రచారం జోరందుకుంది. తాజాగా ఆదివారం మహబూబ్ నగర్ వీరన్న పేటలో అరుణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానికులను పలకరిస్తూ.. మోదీ చేసిన మంచి పనులను వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్తించారు. ఈసారి నన్ను ఆశీర్వధించి గెలిపిస్తే పాలమూరు అభివృద్ధి కి బాటలు వేస్తానని గుర్తు చేశారు అరుణ.

# మృదుభాషి స్వర్ణకు ఘనంగా వీడ్కోలు



తరంగాలు-ఆళ్ళపల్లి

మండల కేంద్రంలోని శాంతి విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో హెడ్ మిస్ట్రెస్ గా గత 6 సంవత్సరాలుగా విధులు విజయవంతంగా నిర్వహించి, బదిలీలపై సారపాక మండలంలోని రెడ్డిపాలెం గ్రామం పాఠశాలకు వెళ్తున్న స్నేహశీలి, మృదుభాషి స్వర్ణ(నన్)కు స్థానిక ఆర్.సి.ఎం చర్చి ఫాదర్ కూరపాటి యాకూబ్, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆదివారం పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల నడుమ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. తదనంతరం ఫాదర్ యాకోబు, యానిమేటర్ ప్రభాకర్ గత ఆరు సంవత్సరాల కాలంలో ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ పాఠశాల అభ్యున్నతికి అహర్నిశలు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ మేరీ చాంథల్, థామరిన్, సంఘ నాయకులు కరకపల్లి నాగేష్, రాంబాబు, రామ్మూర్తి, కిరణ్, బన్నీ, సచిన్, నవీన్, సులోచన, లక్ష్మి, జయమ్మ, సుగుణ, రాజీ, మంగ, యేసుమని, తదితరులు పాల్గొన్నారు

## రష్మిక అద్భుతంగా నటించింది.. ఆ పాత్ర కోసం ముందు నన్నే అడిగారు..



డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన యానిమల్ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్, నేషనల్ క్రష్ రష్మిక మందన్నా జంటగా నటించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.900 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఓవైపు ఈ సినిమా పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నా.. మరోవైపు కొందరు మాత్రం ఈ సినిమాపై ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ మూవీపై మాజీ ప్రపంచ సుందరి హీరోయిన్ మానుషి చిల్లర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. బాలీవుడ్ స్టార్స్ అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ కలిసిన నటించిన చిత్రం బడే మియా ఛోటే మియా. ఈ మూవీలో మానుషీ చిల్లర్ కథానాయికగా నటించింది. తాజాగా ఈ మూవీ ప్రమోషన్లలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్ తన నటనను సవాలు చేసే పాత్రల కోసం వెయిట్ చేస్తున్న పాత్రల కోసం వెయిట్ చేస్తున్నానని అన్నారు. "డైరెక్టర్ సందీప్ రెడ్డి సినిమాలంటే నాకు చాలా ఇష్టం. ఆయన ప్రాజెక్టులలో నటించాలని ఉంది. ఇటీవల యానిమల్ సినిమాను చూశా. అందులో రష్మిక పోషించిన గీతాంజలి పాత్ర నాకు చాలా నటించింది. కుటుంబంలో కలతలు వచ్చినప్పుడు తను చాలా ధైర్యంగా నిలబడింది. అందులో రష్మిక నటన అద్భుతం. నటిగా నన్ను సవాలు చేసే అలాంటి పాత్రలు చేయాలని ఉంది" అంటూ చెప్పుకొచ్చారు. అలాగై అర్జున్ రెడ్డి రీమేక్ గా హిందీలో తెరకెక్కిన కబీర్ సింగ్ పాత్ర కోసం చిత్రయూనిట్ ముందు తననే సంప్రదించిందని.. కానీ షాహిద్ మూవీలో హీరోయిన్ ఛాన్స్ వచ్చిందని తెలియక రిజెక్ట్ చేసినట్లు తెలిపారు. అదే సమయంలో తాను మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుపొందినట్లు తెలిపింది. ఆ కారణంగానే కబీర్ సింగ్ సినిమా చేయలేకపోయినట్లు తెలిపారు. ఇటీవల వరుణ్ తేజ్ నటించిన ఆపరేషన్ వాలెంటైన్ మూవీతో తెలుగు తెరకు పరిచయమైంది . ఇదిలా ఉంటే యానిమల్ పార్క్ 2026లోనే రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానుందని డైరెక్టర్ సందీప్ రెడ్డి అన్నారు.

## గిల్లీ' రీ రిలీజ్‌తో బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టిన విజయ్

సూపర్ స్టార్ దళపతి విజయ్, త్రిష కృష్ణన్ ప్రధాన పాత్రలో వచ్చిన చిత్రం 'గిల్లీ' . టాలీవుడ్ ఆల్ టైం బ్లాక్ బస్టర్‌గా నిలిచిన మహేష్ బాబు 'ఒక్కడు' సినిమాకు రీమేక్‌గా తమిళంలో ఈ సినిమా వచ్చింది. 2004 ఏప్రిల్17న విడుదలైన ఈ చిత్రం తమిళనాడులో బ్లాక్ బస్టర్‌గా నిలువడమే కాకుండా విజయ్ ఆల్ టైం బ్లాక్ బస్టర్ చిత్రాలలో ఒక్కటిగా ఈ సినిమా చోటు సంపాదించుకుంది. అయితే ఈ సినిమా విడుదలై 20 ఏండ్లు పూర్తయిన సందర్భంగా విజయ్ అభిమానులు రీ రిలీజ్ ప్లాన్ చేయలని కోరగా.. చిత్రయూనిట్ స్పందించి ఏప్రిల్ 20న తమిళనాడుతో పాటు.. ఓవర్సీస్‌లోనూ భారీ ఎత్తున రీ రిలీజ్ చేశారు. అయితే దాదాపు 800 థియేటర్లలో ఈ మూవీని మళ్లీ విడుదల చేయగా.. నిన్న ఒక్కరోజే రూ.10 కోట్ల వరకు వసూళ్లను రాబట్టింది ఈ చిత్రం. దీంతో తమిళనాడులో విజయ్ ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. రీ రిలీజ్ సినిమాతోనే ఈ రేంజ్‌లో వచ్చాయి అంటే విజయ్ నటిస్తున్న తాజా చిత్రం గోట్ (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్)కు ఏ రేంజ్‌లో కలెక్షన్లు వస్తాయో అని ఫ్యాన్స్ తెగ చర్చించుకుంటున్నారు. ఇక గోట్ సినిమా విషయానికి వస్తే.. ఈ సినిమాకు వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తుండగా.. ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇక రీసెంట్‌గా సినిమా తేదీని కూడా అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ సినిమాను సెప్టెంబర్ సెప్టెంబర్ 05న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు





## సునీల్ ప్లేస్ పై కన్నేసిన ప్రియదర్శి..


ఒకప్పుడు రాజేంద్ర ప్రసాద్.. ఆ తర్వాత కొన్నేళ్ళు అలీ.. ఆ మధ్య కొన్నాళ్లు సునీల్.. ఈ ముగ్గురూ మినహాయిస్తే ఆ ప్లేస్‌ను రీప్లేస్ చేసిన వాళ్లే రాలేదు. ఇన్నాళ్లకు మళ్లీ ఓ నటుడు ఆ స్థానంపై కన్నేసాడు. సగం ఉడికిన బిర్యాని మాదిరి.. ఈ సగం సగం చెప్పడాలేంటి..? ఆ ముగ్గురూ ఎవరు..? వాళ్లేం చేసారు..? ఆ స్థానంపై వేరే నటుడు ఎందుకు కన్నేసాడు అనుకుంటున్నారు కదా..! ఇవన్నీ ఒకే స్టోరీలో చూసేద్దాం పదండి.. తెలుగు ఇండస్ట్రీలో కమెడియన్లు హీరోలుగా మారడం ఎప్పట్నుంచో నడుస్తుంది. కాకపోతే అక్కడే జెండా పాతిన వాళ్లు మాత్రం తక్కువ. అందులో రాజేంద్ర ప్రసాద్ ఆల్ టైమ్ గ్రేట్. 20 ఏళ్ళ పాటు రాజేంద్రుడు తిరుగులేని కామెడీ హీరోగా చక్రం తిప్పారు. ఆ తర్వాత అలీ కొన్నేళ్లు.. సునీల్ కొన్నాళ్లు ఆ మ్యాజిక్ చేసి చూపించారు. 80, 90 దశకాల్లో రాజేంద్ర ప్రసాద్ సినిమాలు అగ్ర హీరోల సినిమాలతో సమానంగా వసూలు చేసాయి. యమలీల లాంటి సినిమాలతో అలీ హీరోగా మెప్పించారు. అందాల రాముడుతో హీరోగా మారిన సునీల్.. మర్యాద రామన్న నుంచి హీరోగా మారిపోయారు. అర దశాబ్ధం తర్వాత మళ్లీ ఇప్పుడు కారెక్టర్ ఆర్టిస్టుగా మారిపోయారీయన. ఈ ప్లేస్‌పై ఇప్పుడు ప్రియదర్శి కన్నేసారు. బలగంతో హీరోగా తొలి విజయం అందుకున్నారు ప్రియదర్శి. ప్రస్తుతం ఈయన రెండు సినిమాల్లో హీరోగా నటిస్తున్నారు. ఇంద్రగంటి మోహనకృష్ణ సినిమాను ఈ మధ్యే మొదలు పెట్టిన దర్శి.. తాజాగా డార్లింగ్ సినిమాలోనూ హీరోగా నటిస్తున్నారు. హనుమాన్ ఫేమ్ నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అశ్విన్ రామ్ దర్శకుడు. నభా నటేష్ హీరోయిన్. మరి ఈ సినిమాలతో ప్రియదర్శి హీరోగా సెటిల్ అవుతారేమో చూడాలిక.




## ఇంట్రెస్టింగ్‌గా 'మ్యూజిక్ షాప్ మూర్తి' టీజర్

టాలీవుడ్ సీనియర్ నటుడు అజయ్ ఘోష్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. విలన్‌గా, కమెడియన్‌గా.. తనకంటూ తెలుగు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు సంపాదించాడు. అయితే అజయ్ ఘోష్ హీరోగా ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి' . శివ పాలడుగు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో చాందినీ చౌదరి కథానాయికగా నటిస్తుంది. ఫ్లై హై సినిమాస్ బ్యానర్‌పై హర్ష గారపాటి నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి టీజర్‌ను వదిలారు మేకర్స్. టీజర్ గమనిస్తే.. గుంటూరులో మ్యూజిక్ షాప్ నడుపుకుంటున్న 50 ఏండ్ల మూర్తి (అజయ్ ఘోష్)కి డీజే ఆపరేటర్ అవ్వాలని కోరిక ఉంటుంది. ఆ విషయం ఇంట్లో తన భార్యకి చెప్పిన, బయట స్నేహితులకు చెప్పిన ఈ వయసులో డీజే ఏంటి అంటూ ఎగతాళి చేస్తుంటారు. ఈ క్రమంలోనే తన డ్రీమ్ కోసం మూర్తి ఏమి చేశాడు అనేది సినిమా స్టోరీ.

## దేవర లో స్పెషల్ సాంగ్.. ఆ హీరోయిన్ తో ఎన్టీఆర్ స్టెప్పులు..



ఆర్ఆర్ఆర్ సినిమాతో గ్లోబల్ స్టార్ గా క్రేజ్ సొంతం చేసుకున్నాడు యంగ్ టైగర్ ఎన్టీఆర్. ఈ మూవీతో తారక్ నటనపై హాలీవుడ్ మేకర్స్ సైతం ప్రశంసలు కురిపించారు. దీంతో తారక్ నటిస్తోన్న దేవర సినిమాపై ఇప్పుడు భారీ అంచనాలు నెలకొన్నాయి. జనతా గ్యారేజ్ తర్వాత మాస్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న రెండో సినిమా ఇది. పాన్ ఇండియా స్థాయిలో రెండు పార్టులుగా వస్తున్న ఈ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్ చూస్తేంటే చాలా కాలం తర్వాత ఈ మూవీతో మరోసారి తారక్ మాస్ నటవిశ్వరూపం చూపించనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఆచార్య డిజాస్టర్ తర్వాత ఎలాగైన హిట్టు కొట్టాలనే కసిపై ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు కొరటాల శివ. దేవర చిత్రంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ స్థాయిలో ఈ మూవీని రూపొందిస్తున్నాడు. అలాగే ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ గురించి మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ నెట్టింట వైరలవుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ మూవీలో ఓ స్పెషల్ సాంగ్ ఉంటుందని అంటున్నారు. ఇందులో ఓ స్టార్ హీరోయిన్ కలిసి తారక్ స్టెప్పులు వేయనున్నారని టాక్. ఈ సాంగ్ కోసం ఇప్పటికే పలువురు హీరోయిన్లను సంప్రదించి చివరకు టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ చేయడం ఇది మొదటి సారి కాదు ఇప్పటికే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన రంగస్థలం సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. ఈ పాటతో పూజా క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఇక ఇప్పుడు దేవరలోనూ స్పెషల్ సాంగ్ ఓ రేంజ్ లో ఉండనుందని అంటున్నారు. ఇన్నాళ్లు సినీ పరిశ్రమకు దూరంగా ఉన్న పూజా.. ఇప్పుడు దేవర స్పెషల్ పాటతో సాలిడ్ కంబ్యాక్ ఇవ్వనుందని తెలుస్తోంది. ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ అదిరిపోయే మ్యూజిక్ అందిస్తున్నాడట. అలాగే ఇప్పటికే స్పెషల్ సాంగ్ కూడా కంపోజ్ చేశాడట. ఈ మూవీలో తారక్ సరసన జాన్వీ కపూర్ నటిస్తుంది. అలాగే ఇందులో ప్రతినాయకుడిగా బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీ ఖాన్ నటిస్తున్నారు. ఈ సినిమాను ఏప్రిల్ నెలలో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. కానీ అనుహ్యంగా ఈ మూవీని వాయిదా వేశారు. అందుకు కారణం దేశ వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలు జరగడం.. మరోవైపు ఐపీఎల్ జరుగుతుండడంతో ఈ సినిమాను వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది అక్టోబర్ 10న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com